సంపుటి : 8
సంచిక : 9
పేజీలు : 3

గురువారం
28.08.2025

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# విలాసవంతమైన విల్లాలు

## ఖమ్మంలో లగ్జరీ విల్లా ప్రాజెక్టుకు శ్రీబాలాజీ ఎస్టేట్ శ్రీకారం

- లోహితా ప్యారడైజ్ సిటీలో మెట్రో నగరాల స్థాయి సౌకర్యాలు
- అత్యాధునిక సాంకేతికతతో విల్లాల నిర్మాణం
- సురక్షితమైన జీవనానికి భరోసా
- వినోదం, ఆరోగ్యం, ఆధ్యాత్మికతకు ప్రాధాన్యత
- క్లబ్‌హౌస్‌లో అత్యాధునిక సౌకర్యాలు
- వర్క్ ఫ్రమ్ హెూమ్ కోసం ప్రత్యేక వసతి
- ఖమ్మం ప్రజల కలల గమ్యస్థానంగా ప్యారడైజ్ సిటీ

**ఖమ్మం నగరానికి అతి సమీపంలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కార్పొరేషన్ పరిధిలో అత్యాధునిక సకల సౌకర్యాలతో లగ్జరీ జీవనశైలిని అందించే లక్ష్యంతో శ్రీబాలాజీ ఎస్టేట్ సంస్థ విల్లా ప్రాజెక్టు సిద్ధమవుతోంది. ఇల్లందు రోడ్డులో రఘునాధపాలెం సమీపాన ఏకంగా 16 ఎకరాల విస్తీర్ణంలో, బెంగుళూరు, హైదరాబాద్ వంటి మెట్రో నగరాలకు దీటుగా సకల సదుపాయాలతో 185 డూప్లెక్స్ విల్లాలు నిర్మిస్తున్నారు. అందరి బడ్జెట్‌కు అందుబాటులో ఉండే ఈ ప్రాజెక్ట్‌లో హెచ్‌డీ పవర్, అండర్‌గ్రౌండ్ పవర్ లైన్స్, ప్రత్యేక వాటర్ సెన్సార్ వ్యవస్థ వంటి అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్నారు. కేవలం విల్లాల నిర్మాణం మాత్రమే కాకుండా, నివాసితులకు ఆరోగ్యకరమైన, ఆనందమయమైన జీవితాన్ని అందించడానికి అవసరమైన అన్ని సౌకర్యాలనూ కల్పిస్తున్నారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరికీ ఇక్కడ సంతోషకరమైన వాతావరణం నెలకొల్పేందుకు శ్రీబాలాజీ సంస్థ కృషి చేస్తోంది. లోహితా ప్యారడైజ్ సిటీ విల్లా ప్రాజెక్ట్ పేరుతో అభివృద్ధి చెందుతున్న ఈ వెంచర్, ఆధునిక జీవనశైలికి పర్యాయపదంగా నిలవనుంది. కేవలం నివాసం మాత్రమే కాకుండా, నాణ్యమైన సామాజిక జీవితం, ప్రశాంతమైన వాతావరణం, విలాసవంతమైన సౌకర్యాలను ఒకేచోట అందిస్తున్న ఈ ప్రాజెక్ట్ ఖమ్మం ప్రజల కలల గమ్యస్థానంగా మారనుంది.**





**టి మీడియా,ఆగస్ట్ 28,ఖమ్మం బ్యూరో :** ఖమ్మం నగరంలో ఆధునిక జీవన శైలికి లోహితా ప్యారడైజ్ సిటీ విల్లా ప్రాజెక్ట్ కేరాఫ్ గా మారనున్నది. 15.31 ఎకరాల విస్తీర్ణంలో నాణ్యవంతంగా, ఆధునిక డిజైన్‌లతో 185 డూప్లెక్స్ విల్లాలు నిర్మితమౌతున్నాయి. ప్రతీ విల్లాకు రెండు కార్లు పార్క్ చేసుకునేందుకు స్థలం ఉండటం విశేషం. ఈ ప్రాజెక్ట్‌లో హెచ్‌డీ పవర్ సరఫరా, అండర్‌గ్రౌండ్ పవర్ లైన్స్ వంటి అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ఇవి ప్రాజెక్ట్‌ను మరింత సురక్షితంగా, అందంగా తీర్చిదిద్దుతాయి. వాటర్ సెన్సార్ వ్యవస్థతో కూడిన 2 లక్షల లీటర్ల కెపాసిటీ కలిగిన కామన్ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ వ్యవస్థ ఆటోమేటిక్‌గా నీటిని నియంత్రిస్తుంది. అండర్‌గ్రౌండ్ పైప్‌లైన్ల ద్వారా శుద్ధి చేసిన నీరు సరఫరా అవుతుంది. వర్షపు నీటిని సేకరించి, శుద్ధి చేసి వినియోగంలోకి తీసుకురావడం ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకత. వాటర్ సాఫ్ట్‌నర్ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి నాణ్యమైన నీరు సరఫరా అవుతుంది. సెప్టిక్ ట్యాంకులకు బదులుగా ఒకే చోట ఎస్‌టీపీ ప్లాంట్ నిర్మిస్తున్నారు. ఈ ప్లాంట్ ద్వారా శుద్ధి చేసిన నీటిని పార్క్‌లోని మొక్కలకు ఉపయోగిస్తారు. పర్యావరణ పరిరక్షణకు ఈ ప్రాజెక్ట్ అధిక ప్రాధాన్యత ఇస్తోంది.




లోహితా ప్యారడైజ్ సిటీలో అంతర్గత రోడ్లు 60, 40, 30 ఫీట్ల సిమెంట్ రోడ్లుగా నిర్మితమవుతున్నాయి. రోడ్ల మధ్యలో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడం ద్వారా పరిశుభ్రమైన వాతావరణం నెలకొంటుంది. ఈ రోడ్లు ప్రాజెక్ట్‌కు అదనపు ఆకర్షణను జోడిస్తాయి. ప్రాజెక్టు చుట్టూ 8 అడుగుల ప్రహరీ గోడ, సోలార్ ఫెన్సింగ్‌తో భద్రతను కల్పిస్తున్నారు. ఒకే ఎంట్రన్స్ గేట్, స్మార్ట్ సెక్యూరిటీ సిస్టమ్‌తో నివాసితుల భద్రతకు హామీ దొరుకుతుంది. చల్లటి వాతావరణం కోసం పచ్చని చెట్లను పెంచుతున్నారు. నరేంద్ర మోడీ వంచతంత్ర పార్కింగ్ విధానం ఇక్కడ అమలు చేస్తున్నారు. టెంపుల్ వెనుక 2 ఎకరాల్లో అందమైన పార్క్‌ను నిర్మిస్తున్నారు. పిల్లల కోసం 8 సింబల్ కలిగిన వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నారు. ఐదు రకాల పార్కులు, రచ్చబండ సిట్టింగ్స్ కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగం. ఈ సౌకర్యాలు నివాసితులకు ఆనందకరమైన జీవనాన్ని అందిస్తాయి. ఈ ప్రాజెక్ట్ ఖమ్మం నగరంలో లగ్జరీ నివాసాలకు సంబంధించి కొత్త ఒరవడిని సృష్టిస్తుంది.



ఈ ప్రాజెక్ట్‌లో ప్రత్యేక ఆకర్షణగా 5 అంతస్తుల క్లబ్‌హౌస్ నిర్మితమవుతోంది. ఇందులో ఇండోర్ గేమ్స్, చెస్, క్యారమ్, టేబుల్ టెన్నిస్ ఆడటానికి సౌకర్యాలు ఉంటాయి. 200 మంది సామర్థ్యంతో బంకెట్ హాల్, 60 మంది కూర్చునే సౌకర్యంతో మినీ థియేటర్ ఏర్పాటు చేస్తున్నారు. యోగా, జిమ్, గెస్ట్ రూమ్స్, మినీ ఫంక్షన్ హాల్ కూడా క్లబ్‌హౌస్‌లో భాగం. సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల కోసం ప్రత్యేక ఆఫీస్ సౌకర్యం అందుబాటులో ఉంటుంది. వర్క్ ఫ్రమ్ హెూమ్ సమయంలో పిల్లల అల్లరి నుంచి ఉపశమనం పొందేందుకు ఈ ఆఫీస్ ఉపయోగపడుతుంది. క్లబ్‌హౌస్ డిజైన్ ఆధునిక జీవన శైలికి అనుగుణంగా రూపొందించబడింది. ఇది సామాజిక కార్యక్రమాలకు, వినోదానికి అనువైన స్థలంగా నిలుస్తుంది.

అంతేకాకుండా ఈ ప్రాజెక్టులో వినోదం, క్రీడలకు ప్రత్యేక స్థానం కల్పించారు. పెద్దలు, పిల్లల కోసం స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేస్తున్నారు. షటిల్ కోర్టు, టెన్నిస్ కోర్టు, క్రికెట్ ప్రాక్టీస్ నెట్ వంటి క్రీడా సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. లోహితా ప్యారడైజ్ సిటీలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించేందుకు ఒక ఆలయాన్ని నిర్మిస్తున్నారు. దైవభక్తి గల నివాసితులకు ఈ ఆలయం ప్రశాంతమైన అనుభవాన్ని అందిస్తుంది.



ఆలయం ప్రాజెక్ట్‌లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పుతున్నది. ఆధునిక జీవన శైలితో పాటు సాంప్రదాయ విలువలను కాపాడటం ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకత.

లోహితా ప్యారడైజ్ సిటీ విల్లా ప్రాజెక్ట్ అందరి బడ్జెట్‌కు అందుబాటులో ఉండటం స్పెషాలిటీ. తక్కువ ధరలో ఎక్కువ సౌకర్యాలను అందించడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. బెంగుళూరు, హైదరాబాద్ వంటి మెట్రో నగరాలకు ధీటుగా ఈ వెంచర్ రూపొందుతోంది. ఆధునిక సౌకర్యాలతో కూడిన ఇంటిని సొంతం చేసుకోవాలనుకునే వారికి ఇది అద్భుత అవకాశం. ఈ వెంచర్ ఖమ్మం ప్రజల కలల గమ్యస్థానంగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ ఖమ్మం నగరంలో ఆధునిక జీవన శైలికి కొత్త ఒరవడిని సృష్టిస్తుంది.